విశాలాంధ్ర కృష్ణా జిల్లా

నేటి రాజకీయ నాయకులకు రెడ్డయ్య స్ఫూర్తి : మంత్రి బొత్స

విశాలాంధ్ర-కూచిపూడి : రాజకీయ భీష్మచార్యులు బందరు మాజీ ఎంపీ కొలుసు పెద్దరెడ్డయ్య నేటి రాజకీయ నాయకులకు నాయకులకు, వెనకబడిన తరగతి వర్గాలకు స్ఫూర్తిదాయకులని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఈ నెల 13వ తేదీన రెడ్డయ్య మృతి చెందిన సంగతి పాఠకులకు విధితమే.! ఈ సందర్భంగా మంత్రి సత్యనారాయణ కృష్ణాజిల్లాలోని మొవ్వమండలం కారకంపాడు గ్రామానికి సోమవారం విచ్చేసి రెడ్డయ్యకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రెడ్డయ్య కుమారుడు మాజీ మంత్రి, పెనమలూరు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథితో సమావేశమై రెడ్డయ్యతో తనకున్న అనుబంధాన్ని స్పష్టం చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆయనతో తనకున్న రాజకీయసంబంధాలు ప్రస్తావిస్తూ అప్పటి ఎంపీగా, ఎమ్మెల్యేగా రాజకీయాలలో రాజీలేని నాయకుడిగా కొనసాగి తన ప్రాంతాన్ని అభివృద్ధి బాటలో పయనింపజేశారని అన్నారు. సారథిని పరామర్శించిన వారిలో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, ఉయ్యూరు మాజీ ఎమ్మెల్యే అన్నే బాబురావు కుమారుడు అన్నే శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, బూరగడ్డ శ్రీనాథ్ తదితరులు ఉన్నారు.

చే గువేర వారసులకు ఘన స్వాగతం

విశాలాంధ్ర-గన్నవరం : హైదరాబాద్ నుండి విజయవాడలో క్యూబా సంఘీభావ సభకు విచ్చేసిన చే గువేర కుమార్తె అలైదా చేగువేరా మనువరాలు ఎస్తేఫానియా గువేరాకు సోమవారం గన్నవరం విమానాశ్రయంలో సీపీఐ, సీపీఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికన వారిలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు, ప్రోగ్రెసివ్ ఫోరం నాయకులు అక్కినేని చంద్రరావు, బుడ్డిగ జమిందార్, ఏపీ బార్ కౌన్సిల్ సుంకర రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రిటర్డ్ అధ్యాపకులు మద్దుకూరి విజయకుమార్, స్వర్ణకుమారి, సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు, నాయకులు ముక్కామల ఉమామహేశ్వరరావు, కాట్రగడ్డ రామచంద్రజోషి, కటేవరపు విజయరావు, సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సీపీఎం నాయకులు వై.నరసింహారావు, యం ఆంజనేయులు, జయ్యమ్మ, కె వెంకటేశ్వరవు, బి మరియదాసు, తదితరులు ఉన్నారు.

ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న మచిలీపట్నంలో చేపట్టిన రైతు ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ కోరారు. సోమవారం చల్లపల్లి సీఆర్ వికాస కేంద్రంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ అన్ని పంటలకు స్వామినాథన్ కమీషన్ సూచన ప్రకారం మద్దతు ధరల అమలుకు గ్యారంటీ చట్టం చేయాలన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా వేసిన కమీటిని రద్దు చేసి సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వంతో చర్చించి ఏర్పాటు చేయాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తి ఖర్చులు పెరిగి పోవడం, రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధరలు కూడా రాకపోవడంతో రైతాంగం రుణగ్రస్తం అయ్యారని, రైతుల, కౌలురైతుల అన్ని రకాల రుణాలు రద్దు చేయాలన్నారు. విద్యుత్ సమరణ బిల్లు 2022 ఉపసంహరించాలని, రాష్ట్రంలో వ్యవసాయానికి మీటర్లు పెట్టే చర్యలు నిలుపుచేయాలని కోరారు. కరువులు, వరదలు, తెగుళ్ళు నిత్యకృత్యాలయ్యాయి ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, రైతులకు మేలు చేసే విధంగా సమగ్ర పంటల భీమా పథకం అమలుపరచాలని కోరారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితులకు పరిహారం, ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులన్నీ కేంద్రమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమం సందర్భంగా చనిపోయిన రైతు కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు. రైతులపై పెట్టిన కేసులన్నీ బేషరతుగా ఉప సంహరించాలన్నారు. రైతులకు, కౌలురైతులకు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.5 వేలు పింఛన్ ఇవ్వాలని డిమాడ్ చేశారు. రైతులకు తీవ్రద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి పోరాటం చేయాలని కోరారు. ఈ అంశాలపై 26న రైతు నాయకులు తలపెట్టిన ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేసేందుకు రైతులందరూ పార్టీలక తీతంగా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా రైతు నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, చల్లపల్లి వైస్ ఎంపీపీ, టీడీపీ మండల అధ్యక్షులు మోర్ల రాంబాబు, తెలుగు రైతు అవనిగడ్డ నియోజకవర్గ అధ్యక్షులు బావిరెడ్డి వెంకటేశ్వరరావు, సీపీఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యద్దనపూడి మధు, వేమూరి రత్నగిరి, మాలెంపాటి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు పరిష్కరించాలని : డీఆర్ఓ

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్పందన సమావేశ మందిరంలో సోమవారం వీసీ శివ నారాయణ రెడ్డితో కలసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 89 స్పందన అర్జీలు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం డీఆర్వో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం కోరుతూ సమర్పించిన అర్జీదారులకు నిర్ణీత సమయానికి నాణ్యమైన పరిష్కారం అందించే విధంగా ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

విశాలాంధ్ర-విజయవాడ : నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతిని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ తిప్పరమల్లి జమల పూర్ణమ్మ, సంస్థ కార్యదర్శి వేములపల్లి రవి కుమార్‌లు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. పాఠకులూ విద్యార్థులు, గ్రంథాలయాధికారి కే.రమాదేవి, సిబ్బంది దాసి రమేష్, ఫణి బాబు, దుర్గాంబ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద మెస్ ఛార్జీలు పెంచాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం: రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మధ్యాహ్న భోజన కార్మికులపై పెనుభారం మోపుతున్నారని ఆంధ్రప్రదేశ్ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కళ్లేపల్లి శైలజ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికార ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని జగనన్న గోరుముద్ద పథకానికి మెస్‌చార్జీలు పెంచి వేతనాలు పెంపుదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మచిలీపట్నం స్పందన కార్యక్రమంలో కృష్ణాజిల్లా డీఆర్ఓ వెంకటేశ్వర్లకి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కృష్ణాజిల్లా జిల్లా ఉపాధ్యక్షులు లింగం పిలిఫ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి రూ.30 పెంచాలని లేనిపక్షంలో ఛలో విజయవాడకు పిలుపు ఇస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు పృథ్వి కోటయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకంలో కార్మికులు 20 ఏళ్లుగా పనిచేస్తున్నారని వారికి కనీస వేతన చట్టం అమలు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, వంటగ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెడన మండల ప్రెసిడెంట్ మొలత్రాటి రాజారత్నం, సెక్రటరీ కట్టా రాజకుమారి, సభ్యులు అమీ రున్నిసా, చోడవరం ధనలక్ష్మి, గుడిసె నారాయణమ్మ, కాకర్లమూడి పాలెందుర్గ, కొల్లా కస్తూరి, తదితరులు పాల్గొన్నారు.

బందరు ఆది వెలమ శ్రేయోభివృద్ధి సంఘం కార్యవర్గ ఎన్నిక

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్థానిక బలరాముని పేటలో అది వెలమ శ్రేయోభి వర్ధని సంఘం సోమవారం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులుగా పిళ్ళారిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షులుగా అంకాల వెంకట సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్‌గా మాది రెడ్డి రమేష్ కుమార్, సెక్రెటరీగా మరకాని వాసు కోశాధికారిగా పిళ్ళారిశెట్టి సత్యన్నారాయణ, అడ్వైజరీ జాయింట్ సెక్రటరీ గా మాది రెడ్డి వీరబాబు, జాయింట్ సెక్రటరీగా కోకా మహేష్, పరిమి పాండురంగ అప్పలస్వామి. ఆర్గనైజింగ్ సెక్రటరీగా మాదిరెడ్డి ఈశ్వర్, సత్యన్నారాయణ, 8 మంది కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం 2023 సంవత్సరానికి నూతనక్యాలండర్ ను విడుదల చేసినారు. ఈ సంధ్బంగా ప్రతి ఒక్క మెంబర్ కృతజ్ఞతలు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న కారు- ఒకరి మృతి

విశాలాంధ్ర-పమిడిముక్కల: విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారిపై గురజాడ వద్ద ఉయ్యూరు వైపు నుంచి వస్తున్న ద్విచక్ర వాహనాన్ని అవే దిశలో వస్తున్న కారు వెనుక నుంచి ఢీకొనడంతో ఒక వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం హనుమంతపురం (గడ్డిపాడు)కి చెందిన పోరంకి అప్పలరాజు పోరంకి వెంకటరామరాజు ఇరువురు అన్నదమ్ములు ఉయ్యూరు నుండి వచ్చే సమయంలో గురజాడ వద్ద వెనుక నుంచి వస్తున్న ఎ.పి 39 ఎన్.హెచ్.7676 నంబరు గల కారు ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి ఢీకొనడంతో ఇద్దరు కిందపడిపోవడంతో వారిని అంబులెన్స్ లో తరలిస్తుండగా అప్పలరాజు(70) మృతి చెందాడని వెంకట్రామరాజుని వైద్య చికిత్స నిమిత్తం వైద్యశాల తరలించినట్లు తెలిపారు. దీనిపై పోలీసులు కారు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

పెదపూడి యూపీ పాఠశాలలో విద్యార్థులకు ఆధార్ కార్డులు

విశాలాంధ్ర-కూచిపూడి : పాఠశాలలో వేలిముద్రంలో పడని విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం అప్డేట్ చేసి సరి చేసే కార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా మొవ్వ మండలంలోని పెదపూడి యూపీ పాఠశాలలో సోమవారం వేలిముద్రలు పడని25 మంది పిల్లలకు అప్డేడ్ చేసి ఆధార్ కార్డు లోకి అనుబంధ అనుసంధానం చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ సోమయాజుల శ్రీరామాంజనేయులు, మహిళా పోలీస్ జొన్నలగడ్డ వకుళమ్మ, వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

సాయిస్వర్ణ హ్యోందాయ్‌లో హోందయ్ న్యూ ఆరా, న్యూగ్రాండ్ ఐ10 నియోస్ కార్లు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్) : ఆటోమొబైల్ దిగ్గజం హ్యోందాయ్ కార్ల శ్రేణిలో నూతన మోడల్స్ న్యూ ఆరా, న్యూ గ్రాండ్ ఐ10 కార్లను సోమవారం విజయవాడ హ్యోందాయ్ అధీకృత డీలర్ సాయిస్వర్ణ హ్యోందాయ్‌లో గవర్నర్‌పేట ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ కె.రమేష్‌బాబు విడుదల చేశారు. ఈ సందర్భంగా షోరూమ్ జీఎం భగత్‌సింగ్ మాట్లాడుతూ ఈ కొత్త మోడల్ కారులో అనేక ప్రత్యేకతలు ఉన్నాయని అన్నారు. 6 ఆకర్షణీయమైన రంగులలో లభిస్తోందని, ప్రారంభ ధర రూ.5.69 లక్షలు అని తెలిపారు. కస్టమర్లు విజయవాడ రామవరప్పాడులోని సాయిస్వర్ణ షోరూమ్‌లో రూ.11 వేలు చెల్లించి బుక్‌చేసుకోవచ్చని తెలిపారు.

చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పట్టణాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే సామినేని ఉదయభాను సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్నామని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. ఈ మేర కు ఆయన సోమవారం వై సి పి కౌన్సిల్ సభ్యు లతో కలిసి వూర చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు.పట్టణ సుందరికరణ లో భాగంగా జగ్గయ్యపేట పట్టణ ఊర చెరువును అభివృద్ధి పరుస్తున్నామని దానికి సంబంధించి ఊర చెరువును ఆనుకొని వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నామని గత మూడు రోజుల నుంచి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పట్టెం మనోహర్ , వైఎస్ఆర్సిపి నాయకులు పటాన్ ఫిరోజ్ ఖాన్ , తన్నీరు నాగేంద్ర , వేముల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకుందాం...
'విశాఖ ఉక్కు'ను కాపాడుకుందాం

విశాలాంధ్ర-మచిలీపట్నం : విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ ఆపాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు లింగం పిలుపు పిలుపునిచ్చారు. స్థానిక మోదుమూడి శ్రీహరిరావు భవనంలో సోమవారం విశాఖలో ఈనెల 27న చేపట్టే కార్మికగర్జన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా 27న విశాఖలో జరిగే కార్మిక మహాగర్జనకు మద్దతుగా జనవరి 23, 24 తేదీల్లో రెవెన్యూ డివిజనల్ ఆఫీసుల వద్ద దీక్షలు 25న కలెక్టర్ ఆఫీసుల ఎదుట నిరసన తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. 32 మంది ప్రజల బలిదానాలతో, 26 వేలమంది రైతుల త్యాగాలతో, 67 మంది ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీల రాజీనామాలతో ఆంధ్రుల హక్కు- విశాఖ ఉక్కు సాధించబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా, సొంతగనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తుందన్నారు. నేడు 35 వేలమంది పర్మినెంటు, కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రత్యక్షంగా, లక్షమందికి పరోక్షంగా ఉపాధి చూపిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 50 వేల కోట్లు పన్నులు, ఇతర డివిడెండ్ల రూపంలో సమకూర్చిందన్నారు. ఏఐటీయూసీ పట్టణ ఉపాధ్యక్షులు ఒంటి పులి లక్ష్మణరావు(ఓఎల్‌రావు), మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ, తెలుగు ప్రజల భావోద్వేగాలతో, బలిదానాలతో నిర్మితమైన ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మన్నికైన, నాణ్యమైన ఫ్యాక్టరీని ప్రభుత్వరంగంలోనే నిలబెట్టుకోవటానికి రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్రంలోని అన్ని తరగతులు, విభాగాల, ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు ఉద్యమాలు, పోరాటాలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి కరపాటి సత్యనారాయణ మాట్లాడుతూ కార్పొరేటు కంపెనీలైన పోస్కో ఆదాని, అంబానీలకు లాభాలు చేకూర్చటానికి ప్రజల ఆస్తులను తెగనమ్మే చర్యకు ప్రజలందరం చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నెల 27న విశాఖలో లక్షమందితో కార్మికమహాగర్జన ఉందని, ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బీజేపీ ప్రభుత్వంపై రణభేరి మోగించడానికి 26 జిల్లాల్లో ఈ నెల 23, 24 తేదీలలో అన్ని రెవెన్యూ డివిజనల్ కేంద్రాల్లో సామూహిక దీక్షలు చేస్తున్నారని అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ ఆర్గనైజింగ్ కార్యదర్శి యర్రంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ ఈనెల 25న జిల్లా కలెక్టరు కార్యాలయాల ఎదుట పెద్దఎత్తున నిరసనలు, ధర్నాలు వేలాది మందితో నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపునిచ్చిందన్నారు. కార్మికులు, ఇతర ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ దిగి వచ్చేదాకా మన పోరాటాల ఆపకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓడుగు రత్నకుమారి, ఓడుగు చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.

సొంతింటి కల నిజం చేస్తున్న సీఎం జగన్

విశాలాంధ్ర -మచిలీపట్నం : అర్హులైన పేదలందరి సొంతింటి కలను గొప్ప లక్ష్యంతో ముఖ్యమంత్రి నెరవేరుస్తున్నారని మచిలీపట్నం శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) పేర్కొన్నారు. మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళ 'నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు' కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్ జగనన్న కాలనీలో 2,5,6 డివిజన్లకు సంబంధించి లబ్ధిదారులతో నూతనంగా నిర్మిస్తున్న -ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పేర్నినాని సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మచిలీపట్నం నగర పాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లంకా సూరిబాబు, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా, అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బొర్రా విఠల్, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ, మచిలీపట్నం ఆర్డీవో ఐ కిషోర్, డిఆర్డిఏ పిడి, మెప్మా ఇన్చార్జి పిడి పిఎస్ఆర్ ప్రసాద్, తహశీల్దార్ సునీల్ బాబు, మచిలీపట్నం నగరపాలక సంస్థ కమీషనర్ చంద్రయ్య, 2 వ డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ్ చందర్,5 వ డివిజన్ కార్పొరేటర్ వేముల గాంధీ, 6 వ డివిజన్ కార్పొరేటర్ పర్ణం సతీష్, పలువురు అధికారులు,50 డివిజన్లకు సంబంధించిన కార్పొరేటర్లు కార్పొరేటర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాలనీలో గృహ నిర్మాణాలను వేగవంతం పూర్తి చేయాలి

జగనన్న కాలనీలలో ఇళ్ళ నిర్మాణాలు త్వరగా ఇళ్లు నిర్మించుకోవాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా సూచించారు. సోమవారం ఉదయం ఆయన మచిలీపట్నం మండలం కరగ్రహారం గ్రామంలో మెగా హౌసింగ్ గ్రౌండింగ్ మేళ 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), జేసీ డాక్టర్ అపరాజిత సింగ్ తో కలిసి 'ఏ' సెక్టార్ లేఅవుట్ వద్ద ఏర్పాటుచేసిన సభాస్థలి వద్ద పలువురు లబ్ధిదారుల హర్షధ్వానాల మధ్య రిబ్బన్ కత్తిరించి గృహ నిర్మాణ పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ సకాలంలో అందిస్తున్నామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-చల్లపల్లి : ఈనెల 19.20 తేదీల్లో శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి స్కూలేమ్స్ అండర్-17 బాలికల విభాగంలో హేమర్ త్రో పోటీలో చల్లపల్లి మండలం మంగళాపురం జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థిని పరిశే అఖిల కృష్ణశ్రీ ప్రథమస్థానం (గోల్డ్ మెడల్) సాధించి జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ కు అర్హత సాధించింది. సోమవారం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం వి.ప్రభాకర్, డి. సురేంద్రబాబు, పీఈటీ కోటగిరి ఫణీంద్ర, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

బాలోత్సవ్-2023 ప్రారంభం

విశాలాంధ్ర-కోడూరు : కోడూరు మండల విద్యాకుటుంబం వారు బాలల సాంస్కృతిక క్రీడా మరియు విద్యా విశాయిక అంశాలలో నిర్వహించే బాలల సంబరాలు ఈ సంవత్సరం బాలోత్సవ్ 2023 పేరుతో నిర్వహించటం జరుగుతుంది అని ఈ ఆటల పోటీలు రెండు రోజులు నిర్వహిస్తాం అని మండల విద్యాశాఖ అధికారి తుంగల రామదాసు తెలియచేసారు ఈ కార్యక్రమ ప్రారంభానికి జెడ్.పి.సి.యాదవరెడ్డి సత్యనారాయణ,సర్పంచ్ వెన్నా షైనీ,ఉపాధ్యాయులు అలా వెంకట రమణ, తదితరులు పాల్గొన్నారు.

25న తాగునీటికి పూర్తిగా అంతరాయం : కమిషనర్

విశాలాంధ్ర-గుడివాడ : ఈ నెల 25వ తేది బుధవారం తాగునీటి మర్మతుల కారణంగా పట్టణంలో తాగునీరుకు అంతారయం కల్గుతుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ సోమవారం తెలిపారు. స్థానిక పెద్దఎరికిపాడులోని హెడ్ వాటర్ వర్బ్సులో ఎలక్ట్రికల్ మెయింటేనెన్స్ పనుల నిమిత్తం బుధవారం పట్టణంలోని 36 వార్డులలో తాగునీరు నిలిపివేస్తారన్నారు. ఏలూరురోడ్డులోని నాగవరపాడులో 24,25,26 తాగునీరు సరఫరా నిలుపుదల చేస్తారని తెలిపారు.

నిరుపేదల కల సాకారం అయ్యేనా !

విశాలాంధ్ర-అవనిగడ్డ : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత నిరుపేదలకు 3 లక్షల మందికి నివేశన స్థలాలను ప్రభుత్వం ఇచ్చి, గృహాలను కూడా నిర్మిస్తామని చేసిన ప్రకటన ప్రకటనగానే మిగిలిపోయిదని, ఇప్పటికైనా నిరుపేదల గృహ నిర్మాణాలు కల సాకారం అయ్యేనా అని టి.డి.పి నేతలు పలువురు పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ అధికారి శివరామకృష్ణకు తెలుగు దేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో పులిగడ్డ మాజీ సర్పంచ్ చెన్ను గాంధీ, బచ్చు మల్లిఖార్జునరావు, బండె రాఘవ, బర్మా శ్రీను, పులిగడ్డ నాంచారర్య, యలవర్తి చిన్న లతో పాటు పలువురు పాల్గొన్నారు.

జగనన్నకాలనీ లేఅవుట్ సందర్శన : ఎంపీడీఓ

విశాలాంధ్ర- గూడూరు: కప్పలదొడ్డి గ్రామంలో స్పెషల్ డ్రైవ్ లో బిబిఎల్ టు బి ఎల్ లో భాగంగా 183 ప్లాట్ల లే అవుట్ నందు 7 ప్లాట్లు బేస్మెంట్ మెంట్ వేశారు. మరియు పది ప్లాట్లు శంకుస్థాపన చేశారు. మొత్తం 183 ప్లాట్ల లేఅవుట్‌లో 155 మందికి పట్టాలు ఇచ్చారు. వారిలో 92 మందికి శంక్షన్ ఇవ్వడం జరిగింది.వారిలో 14 మంది బిఎల్ ప్లస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ,సర్పంచ్ ,హౌసింగ్ ఏఈ కప్పలదొడ్డి గ్రామంలో ఉన్న హౌస్ లేఔట్లను సందర్శించారు.

మండలంలో హౌసింగ్ గ్రౌండ్ మేళ

విశాలాంధ్ర-పెదపారుపూడి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గృహ నిర్మాణాలలో పురోగతి కనిపించకపోవడంతో, గృహ నిర్మాణ శాఖ ద్వారా గ్రౌండ్ మేళ కార్యక్రమంలో భాగంగా సోమవారం 66 గృహ నిర్మాణాలకు శంకుస్థాపన చేసినట్లు హౌసింగ్ ఏఈ మల్లికార్జున రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వెంట్రప్రగడ, తంబలంపాడు, దూళ్ళవానిగూడెం, ఈదుల మద్దాల, కొర్నిపాడు తదితర గ్రామాలలో ఎంపీడీవో టీ. సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో శంకుస్థాపనలు జరిగినట్లు ఏఈ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గృహ నిర్మాణ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విధుల్లో అలసత్వం వహించకుండా భాద్యతగా నిర్వర్తించాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంబందిత అధికారులను ఆదేశించారు. స్థానిక 26వ డివిజన్ మాచవరండౌన్, 25వ డివిజన్ దుర్గాపురంలోని సాంబమూర్తి రోడ్డు, 4వ డివిజన్ గురునానక్ కాలనీ ప్రాంతంలోని పలు వీధుల్లో పారిశుధ్యం, అండర్ గ్రౌండ్ డ్రెయినేజి నిర్వహణ విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రధానంగా మెరుగైన పారిశుధ్య నిర్వహణ విధానం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, నగరంలో క్లాప్ జేఎస్ఎస్ ఆటో టిప్పర్ వేహికల్స్ నెల మొత్తంలో చేస్తున్న చెత్త సేకరణ, నగర పాలక సంస్థకు సంబంధించి ప్రభుత్వ నిభందనలకు అనుగుణంగా యూజర్ ఛార్జీలు సక్రమంగా వసూలు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణ విధానం, డ్రెయిన్‌లో మురుగునీటి పారుదలకు అడ్డంగా ఉన్న చెత్త, వ్యర్థాలను తొలగించి నూరు శాతం డోర్ టు డోర్ బాస్కెట్ కలెక్షన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజారోగ్య శాఖాధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రను అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు

విశాలాంధ్ర-ఎ కొండూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి తనయుడైన నారా లోకేష్ తలపెట్టిన యువ గళం పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే జగన్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు ఏ కొండూరు మండల టిడిపి అధ్యక్షుడు అయినా గద్దె కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఏ కొండూరులో సోమవారం నారాలోకేష్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి టిడిపి నాయకులు కార్యకర్తలు సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చీకటి జీవులను తీసుకువచ్చి లోకేష్ పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తున్నట్లు ఆరోపించారు జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రాష్ట్రమంతటా పాదయాత్ర చేశారని అప్పటిలో అధికారంలో ఉన్న టిడిపి ప్రభుత్వం జగన్కు అన్ని విధాలా సహకరించి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఐటీ మంత్రిగా పనిచేసిన లోకేష్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఎనలేని కృషి చేశారన్నారు టిడిపి హయాంలో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చాక పరిశ్రమలు రాష్ట్రం నుండి తరలిపోతున్నాయని అందుకు కారణం ఏమిటో ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా లోకేష్ పాదయాత్ర చేసి తీరుతామని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియా మండల టిడిపి ప్రధాన కార్యదర్శి వనపర్ల దేవిడ్ రాజు తిరువూరు నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షుడు పిట్టా చైతన్య ఏ కొండూరు మండల తెలుగు యువత అధ్యక్షుడు సాధన నరసింహ యాదవ్ మండల బీసీ సెల్ నాయకులు బెజవాడ శంకర్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు భరోతు పిక్లనాయక్ పోలిశెట్టిపాడు సర్పంచ్ బి చిట్టిబాబు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్‌ప్లాన్ చట్టానికి కాల పరిమితి పెంచటం అభినందనీయం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఎస్సీ, ఎస్టీలకు ఆర్థిక న్యాయాన్ని సాధించేందుకు ఉద్దేశించిన ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టానికి కాల పరిమితి మరో 10 సం..రాల పాటు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జి.వో నెంబరు 7ను విడుదల చేయడం పట్ల దళిత గిరిజన బడ్జెట్వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటిగా సబ్‌ప్లాన్ చట్టబద్ధతను సాధించుకున్న దళిత గిరిజన సంఘాల సమైక్య ఉద్యమం మరోసారి కాల పరిమితి పొడిగింపు కొరకు గత 6 నెలలుగా చేసిన ఉద్యమ ఫలితంగానే ప్రభుత్వం జి.వొ. విడుదల చేసిందన్నారు.చట్టం అమల్లోకి వచ్చిన తర్వాత చేసిన నిధుల కేటాయింపు, ఖర్చులు వాటి ద్వారా దళిత గిరిజనులలో వచ్చిన గుణాత్మక మార్పుపై ప్రభుత్వం రాబోవు అసెంబ్లీ సమావేశాల్లో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. చట్టంలోని ఛాప్టర్ 5 సెక్షన్ 19(8) ప్రకారం సబ్ ప్లాన్ నిధుల వినియోగంపై సామాజిక తనిఖీని నిర్వహించాలని ఉన్నా గత 9 సంవత్సరాలుగా ఒక్కసారి కూడా తనిఖీని నిర్వహించక పోవడం విచారకరమన్నారు.సబ్‌ప్లాన్ నిధులలో కనీసం 50 శాతం దళిత గిరిజనుల ప్రత్యేక అభివృద్ధి పథకాలకు ఖర్చు చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకుండా మిగిలిపోయిన నిధులను మరుసటి సం..లో కేటాయించిన బడ్జెట్‌లో అదనంగా కలిపి ఖర్చుచేయాలన్నారు. ఈ కమిటీకి జిల్లాలోని ఎం.ఎల్.ఎ., యం.పి,యం.యల్.సి. లలో ఒకరిని ఛైర్‌పర్సన్‌గా నియమించి, స్థానిక పౌరసంఘాలు, ఎన్.జి.వో లను భాగస్వాములుగా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జమి రమాదేవి పాల్గొన్నారు.

'విశాఖ ఉక్కు'ను ప్రైవేటీకరిస్తే ప్రతిఘటిస్తాం

విశాలాంధ్ర-మైలవరం: తెలుగు ప్రజలు రక్తమోడ్చి 32 మంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరిస్తే తెలుగుప్రజలు తిరగబడి ప్రతిఘటించి పరిశ్రమను పరిరక్షించుకుంటారని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు హెచ్చరించారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న కార్మిక గర్జనకు సంఘీభావంగా సోమవారం నుండి మూడురోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దీక్షా కార్యక్రమంలో భాగంగా మైలవరం నియోజకవర్గ స్థాయిలోని సీపీఐ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో మైలవరం రైతుబజారు సెంటర్‌లో జరిగిన దీక్షా శిబిరానికి ఆయన ముఖ్య అధితిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ సాధించుకున్న విధానాన్ని, నాణ్యమైన ఉక్కుఉత్పత్తి చేస్తూ లాభాలు ఘటిస్తూ ప్రశంసలందుకుంటున్న తీరును ఆయన వివరించారు. సొంత గనులను కూడా స్థాపించుకొని ఈ ఫ్యాక్టరీ మరింత మనుగడకు సహకరించాల్సిన కేంద్ర ప్రభుత్వం దుర్బద్ధితో ఆంధ్రులపై కక్ష పెంచుకొని ఈ ఫ్యాక్టరీని ప్రైవేటీ కరణకు పూనుకోవడం అత్యంత దారుణమని తీవ్రంగా విమర్శించారు. ఆంధ్రులు ఆక్రోశానికి గురికాక మునుపే కేంద్రం ప్రైవేటీకరణ నిర్ణయం మార్చుకొని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో పాల్గొన్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలకు జిల్లా నాయకులు బుడ్డి రమేష్, మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావులు సీపీఐ ఎరుపు రంగు కండువాలు మెడలో వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. సీపీఐ జి కొండూరు మండల కార్యదర్శి గూడూరు శ్రీనివాసరెడ్డి, రెడ్డిగూడెం మండల కార్యదర్శి అడపా సుబ్బారావు, మైలవరం మండల పార్టీ ఇంచార్జ్ బుద్దవరపు వెంకట్రావు, మహిళా సమాఖ్య నాయకులు కె రత్నకుమారి, బి.బుజ్జి, ఎం.మేరీ, మార్గరేట్, డి.బుడ్డాయ్, బాలస్వామి, ఎస్ నాగేష్, ఏఐటీయూసీ నాయకులు కె.సీతయ్య, రాజు, అబ్రహం, జీవన్ తదితరులు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపండి : కోటేశ్వరరావు

విశాలాంధ్ర-తిరువూరు: ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు నిరసనగా తిరువూరు వెంక ట్రామ థియేటర్ సెంటర్లో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షా శిబిరాన్ని కోటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32 మంది అమరవీరుల త్యాగఫలితమే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అన్నారు. లాభాల బాటలో నడుస్తున్న ఉక్కు కర్మాగారాన్ని కేవలం కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేం దుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో అంబానీ, అదాని లాంటి బడా పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఆంధ్ర ప్రదేశ్‌కు గుండెకాయ వంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేసి, ఆంధ్రుల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం సాధన పోరాటంలో ఆనాడు భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎమ్మెల్యే పదవులను సైతం త్యాగం చేసి ఉద్యమ బాట పట్టిందని, కేంద్ర ప్రభుత్వం ఆంధ్రాలో విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఆమోదం తెలిపేవరకు భారత సీపీఐ అలుపెరగని పోరాటం చేసిందని కోటేశ్వరరావు గుర్తు చేశారు. కార్పొరేట్ శక్తుల చేతిలో కీలుబొమ్మలు గా మారిన మోడీ, అమిత్ షా లు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను వెనక్కితీసుకోక పోతే సీపీఐ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తుందని హెచ్చరిం చారు. అనంతరం ఆర్డీవో ప్రసన్న లక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తూము కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, పట్టణ కార్యదర్శి కొత్తపల్లి సుందరరావు, తిరువూరు రూరల్ మండలం, ఏ కొండూరు, విసన్నపేట మండల కార్యదర్శులు ఎన్ వనమాలి, మేకల డేవిడ్, ఎం త్యాగరాజు, స్థానిక నాయకులు సుభాని, ఉదయ్ మస్తాన్, ముత్తయ్య, అశోక్, వెంకటేశ్వరరావు, మురళి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతో 'క్షయ' నివారించవచ్చు

కలెక్టర్ డిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా క్షయవ్యాధిని నివారించవచ్చునని కలెక్టర్ఎస్.డిల్లీరావు అన్నారు. ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, ఇండియన్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం క్షయ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ క్రాస్ సొసైటీ అధ్యక్షులు అయిన కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకుని అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిక్షయ మిత్ర కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్లు పంపిణీ చేయడం అభినందనీయమని, దాతలు మరింత మంది ముందుకు రావాలని కోరారు. క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికి అందోళన ఉందని అయితే అందరిలోను క్షయ వ్యాధికి సంబంధించిన లక్షణాలు అంతర్గతంగా ఉంటాయని, కొందరిలో అనారోగ్యంతో రోగ నిరోధకశక్తి తగ్గి బ్యాక్టీరియా వృద్ధి చెంది లక్షణాలు బయటపడతాయన్నారు. కార్బో హైడ్రేట్లు, ప్రోటీన్లు ఎక్కువగా ఉండే పౌష్టికాహారం తీసుకోవడంతో క్షయని అదుపు చేయగలమన్నారు. చికిత్సలో వ్యాధి నుండి త్వరగా కోలుకోవడానికి పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం పట్ల శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జీ.సమరం, కార్యదర్శి డాక్టర్ ఇళ్ళారవి, జిల్లా టీబీ కంట్రోలింగ్ అధికారి డాక్టర్ ఉషారాణి పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

'చే' వారసుల చేత విద్యార్థి సమాఖ్య డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) విజయవాడ నగర శాఖ రూపొందించిన 2023 సంవత్సర డైరీ ను నగరానికి విచ్చేసిన ప్రపంచ విప్లవ వీరుడు "చే -గువేరా" కుమార్తె అలైదా గువేరా, మనువరాలు ఎస్తేఫానియా గువేరా చేతుల మీదుగా ఆవిష్కరించారు. సోమవారం నగరంలోని సిద్ధార్థ మహిళా కళాశాల వెబినార్ హాల్‌లో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి మందగళ్ళ సాయికుమార్, విద్యార్థినుల విభాగం రాష్ట్ర కన్వీనర్ మోతుకూరి అభ్యుదయలు 'చే' వారసులకు అందచేశారు. డైరీపై చే గువేరా తైలవర్ణ చిత్రాలను వారు ఆసక్తిగా తిలకించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కమిటీ సభ్యులు అయ్యప్ప, అభిషేక్, సుధీర్,రంజిత్ తదితరులు ఉన్నారు. చే వారసుల చేత ఆవిష్కరణ గర్వకారణంగా ఉందని సాయికుమార్ పేర్కొన్నారు.

బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు-ఒకరి మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: విజయవాడ చుట్టుగుంట సెంటర్‌లో ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో యువకుడు మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ మహానాడురోడ్డులోని ఓ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న విజయవాడ దేవినగర్‌కు చెందిన కరుణకుమార్ (30) ద్విచక్రవాహంపై వెళ్తున్న సమయంలో చుట్టుగుంట నుండి సీతారామపురం వెళ్తున్న సమయంలో రూట్ నెంబర్ 116 గన్నవరం నుండి విజయవాడ వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ఘటనలో కరుణకుమార్ అక్కడిక్కడే మృతి చెందారు. ఓ యువకుడికి త్వరలోనే పెళ్లి చేసేందుకు పెద్దలు నిశ్చయించారని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. ఎస్ఆర్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మోడీ, జగన్‌ల పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు

48వ డివిజన్ ఏఐవైఎఫ్ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ : కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని యువజన సమాఖ్య నాయకులు విమర్శించారు. ఉప్పలపాటి రామచంద్ర రాజు భవనంలో48వ డివిజన్లో యువజన సమాఖ్య మహాసభ జరిగింది. విజయవాడ నగర యువజన సమైక్య కార్యదర్శి బెవర శ్రీనివాసరావు అధ్యక్షతన ఐదుగురితో కమిటీ తీర్మానం జరిగింది అధ్యక్షుడు కే ప్రసాద్ కార్యదర్శి కె రామినాయుడు టీ దేవా ఎస్ సత్యనారాయణ ఆర్ హేమంత్ ఈ కార్యక్రమంలో 47, 48 డివిజన్‌ల ఇంచార్జ్ నగర కార్యవర్గ సభ్యులు డివి రమణ బాబు యువతను ఉద్దేశించి ప్రసంగించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. సీపీఐ డివిజన్ కార్యదర్శి ఎస్ వి రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత ప్రజలకు ఏమి చేసింది లేదని విమర్శించారు. మహిళా కార్యదర్శి చింతాడ పార్వతి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువైందని ఆడపిల్లలు రోడ్ల మీదకు రావాలంటేనే భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగర యువజన సమైక్య అధ్యక్షుడు చీకటి సైదారావు మాట్లాడుతూ 48 వ డివిజన్ కొండ ప్రాంతానికి యువజన సమైక్య కమ్యూనిస్టు పార్టీలు వెన్నుముకగా నిలిచాయని గుర్తు చేశారు. ప్రాంతీయ పార్టీలు వచ్చిన తర్వాత ప్రజలని డబ్బులకు మద్యానికి బానిస చేసి ఓట్లు వేయించుకుంటున్నారని గెలిచిన తర్వాత లక్షల కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. జగనన్న పథకాలు ప్రజలకు ఒరిగిందేమీ లేదని మరోసారి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రం చీకటి దోపిడీ అవుతుందన్నారు. సరైన నాయకులను ఎంచుకోకపోతే భవిష్యత్తు ఉండదని యువతి యువకులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కే. నీలం నాయుడు, చీరల రామస్వామి, పి. సింహాచలం నగర నాయకులు కాళ్ల విజయ్, ఎస్ కే అలీ, పాశం ఆంజనేయులు, ఐ ఆంజనేయులు,లంకే సాయి సభ్యులు పాల్గొన్నారు. ముందుగా ప్రజానాట్య మండలి నగర అధ్యక్షులు నజీర్ విప్లవ గేయాలను ఆలపిస్తూ ఉత్తేజపరిచారు. అనంతరం నజీర్‌ను యువజన సమాఖ్య నాయకులు ఘనంగా సన్మానించారు.

దావా సమను
మహారాజశ్రీ జగ్గయ్యపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O. S. No.54/2020

Between:-
నాయుడు రామ కోటమ్మ - వాది
మరియు
1. నాయుడు వెంకయమ్మ, 2. బాణాల సీత మహాలక్ష్మి, 3. నాయుడు కృష్ణ వేణి, 4. నాయుడు రామకృష్ణ, 5. అన్నం పుల్లమ్మ, 6. చేజర్ల నాగమ్మ, 7. తుపాకుల చంద్రశేఖర్ - ప్రతివాదులు

To
4 వ ప్రతివాది
నాయుడు రామకృష్ణ S/o. లేట్ కృష్ణరావు, వత్సవాయి గ్రామం, వత్సవాయి మండలం, ఎన్.టి.ఆర్. జిల్లా

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాదులపై దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో 4వ ప్రతివాది అయిన మీరు మీ హాజరు నిమిత్తం ది. 27-01-2023 ఉదయం 10.30 గంటలకు కోర్టువారి ఎదుట మీరు కానీ, మీ న్యాయవాది ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోలరు. లేనిచో మీకు పరోక్షంగా కోర్టువారు తీర్మానించేదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్యామల నరసింహారెడ్డి,
రాపూరి వీర లక్ష్మీనారాయణ,
న్యాయవాదులు,
జగ్గయ్యపేట-521175
జగ్గయ్యపేట,
20-01-2023 9848146477,9848326243

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 78/2022

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds (Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman - **Disputant**
Vs.
MR.SK.AFZAL BASHA & OTHERS - **Opponents**

Opponent No 2. Mr.Vemula Venkata Ramana Rao, S/o. V.Jalachandra Rao, Aged 44 years, Prop:M/s. Sri Venkata Ramana Traders, Shop No.21, Maha lakshmi Towers, Rajagopala Chari Street, Governorpet, Vijayawada. Residing at D.No.33-12-8, Plot No.102, Prakash Residency, Boyapati Vari Street, SeetharamPuram, Vijayawada, Krishna Dist.

Please take notice that the above Dispute is filed against **Opp.No.2** of you and Four others for recovery of **Rs. 5,16,679/- (Rupees five lakhs sixteen thousand and six hundred seventy nine only)** and the same is posted on **21.02.2023** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur at **10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)
M/s.Dhana Lakshmi Srinivasan Chit Funds
(Andhra) Pvt. Ltd., Guntur
Rep. by its Branch Manager

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS: GUNTUR
(Application for reference of a Dispute to Arbitration)
DISPUTE No. 89/2022

Between:
M/s Dhanalakshmi Srinivasan Chit Funds(Andhra) Pvt. Ltd., Guntur Rep. by its Manager/Foreman - **Disputant**
Vs.
MR.K.RAM PRASAD & OTHERS - **Opponents**

Opponent No 4. Mr.Ravipati Srujan Kumar, S/o. R.Narasimha Naidu, Aged 43 Years, Prop:M/s. S.K.Traders, Beside VRL Transport, Gandhinagar, Vijayawada. Residing at D.No.23-22-58A, Sivalayam Street, Satyanarayana Puram, Vijayawada.

Opponent No 5. Mrs.Kilari Sridevi, W/o. K.Ramprasad, Aged 43 Years, Residing at Residing at D.No.59-8-3/1, Potluri Venkateswara Rao Street, Gayatri Nagar, Vijayawada.

Please take notice that the above Dispute is filed against **Opp.No.4 & 5** of you and Three others for recovery of **Rs. 11,56,108/- (Rupees eleven lakhs fifty six thousand and one hundred eight only)** and the same is posted on **21.02.2023** for the appearance of you before the Hon'ble Deputy Registrar of Chits, Guntur **at 10:30 A.M.** either in person or through an Advocate. If you fail on that day the matter will be heard and decided Ex-parte basis on the material available.

(By the order of the Deputy Registrar of Chits)
M/s.Dhana Lakshmi Srinivasan Chit Funds
(Andhra) Pvt. Ltd., Guntur
Rep. by its Branch Manager

టిడ్కో ఇళ్లు లబ్ధిదారులకు స్వాధీనపర్చాలి: సీపీఐ

విశాలాంధ్ర-విజయవాడ : పేదల సొంత ఇంటి కలను నిజం చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన టిడ్కో ఇళ్లను అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు స్వాధీనపర్చాలని సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు కే.వీ.భాస్కరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్లు లబ్దిదారులకు అప్పగించాలి, జగనన్న ఇల్లు నిర్మాణానికి రూ.5లక్షలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ లబ్దిదారుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం సోమవారం సింగ్‌నగర్ ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు గడిచినా టిడ్కో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి లబ్దిదారులకు అందించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. జగనన్న ఇల్లు నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న లక్షా ఎనభైవేల రూపాయలు ఇంటి పునాదులు వేయటానికి కూడా చాలవన్నారు. కనీసం రూ.5లక్షల ఇవ్వకుంటే ఇంటి నిర్మాణం చేసుకోవటం పేదలకు కష్టంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సహకారాన్ని లక్షా ఎనభైవేల నుంచి రూ.5లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారుల నుంచి సంతకాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ 58వ డివిజన్ కార్యదర్శి ఎన్.లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శి ఎం.గురున్నాథం, నాయకులు పి.నాగరాజు, జె.శంకర్, ఎస్‌కే.రహీమ్, ఎస్‌కె. నాగూర్‌బీ, కన్నమ్మ. బి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

39వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడులోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 39వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామ మహిళలు సోమవారం పాల్గొన్నారు.39వ రోజున రిలే నిరాహార దీక్షలో నంద్రు మేరీ,అద్దంకి కళ్యాణి, అద్దంకి సుజాత, అద్దంకి యశోద, కోట వెంకట్రావమ్మ,కొంద్రు నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

రోగులకు రాయితీపై వైద్య సేవలు

విశాలాంధ్ర-తిరువూరు: ఆజాద్ కా అమృత్ మహోత్సవ్ సందర్భంగా తిరువూరు అమరావతి ఆసుపత్రిలో ఈ నెల 26 నుంచి నెల రోజులు రాయితీపై వైద్య సేవలు అందిస్తామని అమరావతి ఆసుపత్రి చైర్మన్ కోనేరు వెంకట కృష్ణన్ తెలిపారు. సోమవారం ప్రత్యేక వైద్య సేవలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జనరల్ సర్జన్, ఆర్థోపెడిక్స్, స్త్రీ ప్రసూతి సేవలను, శస్త్ర చికిత్సలను రాయితీపై అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చైతన్య, కావ్య, మధుకీర్తి సిబ్బంది పాల్గొన్నారు.

మత విశ్వాసాలు దెబ్బ తీశారంటూ గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: సాక్షాత్తు గ్రామ ప్రధమ పౌరుడే తమ మత విశ్వాసాలు దెబ్బ తీస్తున్నారంటూ పెద్దఎత్తున ఆందోళన చేపట్టిన సంఘటన మండలంలోని తాతకుంట్ల పంచాయతీ గౌరంపాలెంలో సోమవారం జరిగింది. గౌరంపాలెంలోని రెండు మసీదుల అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, షేక్ మహబూబ్‌ల వివరాల ప్రకారం, తమ గ్రామానికి చెందిన ముస్లింలు ఖనన అవసరాలకు గ్రామంలో ఉన్న స్మశానవాటికను వినియోగిస్తు న్నారు. ఇక్కడ ఖననం అనంతరం చనిపోయినవారి ఆత్మశాంతి కోసం ఒక చెట్టు వద్ద ప్రార్ధన(దువా) చేసి, మృతుల జ్ఞాప కార్థం జండాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ చెట్టును గ్రామ సర్పంచి తన మనుషులతో నరికించారని, దీన్ని ప్రశ్నించిన మత పెద్దలను సైతం దుర్భాషలాడారని ఆరోపించారు. నరికిన వృక్షం వద్ద పందిరి ఏర్పాటు చేసి, మత విశ్వాసాలు దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన ప్రదర్శన, చెట్టు వద్ద శాంతి ప్రార్ధనలు చేశారు. సమాచారం అందుకున్న విస్సన్నపేట ఎస్ఐ పి.కిశోర్, కొందరు మండల ప్రముఖులు ఘటనాస్థలికి చేరుకుని, విచారణ చేపట్టారు. సర్పంచి పొద్దుటూరి వెంకటేశ్వరరావును, మసీదుల అధ్యక్షులు సలావుద్దీన్, మహబూబ్‌లను, ఇరువర్గాలకు చెందినవారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి, రాజీయత్నాలు చేపట్టారు.

27లోగా తిరుపతమ్మ గోపయ్యస్వామి కల్యాణపీటలపై కూర్చునే వారు పేర్లు ఇవ్వాలి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ, గోపయ్యస్వామి కల్యాణ మహోత్సవం ఫిబ్రవరి 5వ తేదీన జరగనుందని, పీటలపై కూర్చునే వాళ్లు ఈ నెల 27వ తేదీలోపు పేర్లు నమోదు చేసుకోవాలని ఆలయ ఈఓ జీవీడీఎన్ లీలా కుమార్ తెలిపారు. కల్యాణ పీటలపై కూర్చునే వారు స్థానికులపై ఉండాలి, అమ్మవారుస్వామి వారికి సారె తీసుకురావాలి, కమ్మ కులస్తులై గోపయ్యస్వామి తరుపున కోళ్ళురు గోత్రంతో 'కాకాని' ఇంటి పేరు గలవారు, తిరుపతమ్మ అమ్మవారి తరుపున పగిడిపళ్ల గోత్రంముతో 'కొల్లా' ఇంటి పేరు గల వారిలో ఆసక్తి గల వారు వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని ఈఓ తెలిపారు. దరఖాస్తుతో పాటు రూ.5.116 డిమాండ్ డ్రాఫ్టును ఆలయ ఈఓ పెనుగంచిప్రోలు పేరున తీసి దరఖాస్తుతో కలిపి ఈ నెల 27వ తేదీన సాయంత్రం 4 గంటలకు దేవస్థానంలో అందజేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను 27వ తేదీన సాయంత్రం 5 గంటలకు. ఈఓ కార్యాలయంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేస్తారని తెలిపారు. ఎంపికైనవారు ఫిబ్రవరి 2వ తేదీన జరిగే కల్యాణ మహోత్సవంలో పీటలపై కూర్చొనే 'కాకాని', 'కొల్లా' వంశీకులు అమ్మవారికీ స్వామి వారికి అలంకరణ నిమిత్తం రూ. 5 వేల పట్టు వస్త్రాలు కొనుగోలు చేసి ఫిబ్రవరి 2వ తేదీన దేవస్థానంలో అప్పజేపాలని ఈఓ తెలిపారు.

homefirst — We'll take you home

హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్,
CIN : U65990MH2010PTC240703, Website : homefirstindia.com, Phone No : 18003008425
Email ID : loanfirst@homefirstindia.com

ప్రైవేటు ఒప్పందం ద్వారా అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద హామీగా పెట్టిన ఆస్తుల విక్రయం (నిబంధన 8(6) కింద నోటీసు). మీ నుంచి మాకు రావలసిన బకాయిలకు సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(4) యొక్క నిబంధనల ప్రకారం హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ (హోమ్‌ఫస్ట్) అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకందారు షెడ్యూల్ ఆస్తిని స్వాధీనపర్చుకోవడమైనది. ఈ కింద ప్రస్తావించిన తేదీ నాటి మా నోటీసును దయచేసి చదువగలరు. అందులో ప్రస్తావించిన విధముగా రిజర్వుధరను ఖరారు చేస్తూ సదరు వార్తాపత్రికలో వేలం ప్రకటనను మేము ప్రచురించితిమి. ప్రస్తావించిన తేదీలో వేలం నిర్వహించడమైనది. అయితే ఏ ఒక్క బిడ్డర్ లేకపోవడంతో వేలం విజయవంతం కాలేదు.

ఇందుమూలంగా యావన్మది ప్రజానీకానికి తెలియజేయునది.. కంపెనీ యొక్క బకాయిలను రాబట్టుకొనుట కొరకు కంపెనీకి ఆమోదయోగ్యమైన నిబంధనల ప్రకారం షెడ్యూలులో పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి(లు) **'ఎచ్చట ఉన్నది ఉన్నట్లు', 'ఉన్నది ఉన్నట్లుగా'** ప్రాతిపదికపై ప్రైవేటు ఒప్పందం ద్వారా విక్రయానికి అందుబాటులో ఉన్నవి. అందుచేత చట్టంలో పేర్కొన్న నియమ నిబంధనలకు లోబడి కంపెనీకి బకాయిపడ్డ మొత్తాన్ని ఈ నోటీసు తేదీనుంచి 15 రోజుల్లోగా చెల్లించి, షెడ్యూల్‌లో ప్రస్తావించిన ఆస్తులను వెనక్కు తీసుకోవలసిందిగా మేము మీకు నోటీసు జారీ చేయడమైనది.

చట్టం లేదా అమలులో ఉన్న ఏ ఇతర చట్టం కింద కంపెనీకి అందుబాటులో ఉన్న ఏవైనా ఇతర హక్కులకు భంగం కలగకుండా ఈ నోటీసు. ఆసక్తి గల వ్యక్తులు తదుపరి వివరాలు/స్పష్టీకరణలు, తమ ఆఫర్ల సమర్పణ కొరకు అధీకృత అధికారిని సంప్రదించవచ్చును. సర్ఫేసీచట్టం యొక్క నియమనిబంధనలకు అనుగుణంగా విక్రయం ఉండును.

వ. సం.	ఎకౌంట్/ హామీదారుల పేరు	ఆస్తి /ఆస్తి యొక్క యజమాని వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం (రూ.లలో)	విక్రయ నోటీసు తేదీ	వార్తాపత్రిక	ఇ-వేలం తేదీ	రిజర్వు ధర (రూ.లలో)	అధీకృత అధికారి సం.
1	నేరెళ్ల అంజనేయులు, నేరెళ్ల జయబాధురి	ఫ్లాట్ నం.1, నాలుగవ అంతస్తు, ఆర్.ఎస్.నం.409/4, ప్లాట్ నం:17పి, దగ్గరి డోర్ నం:25-67/1, పద్మప్రియ ఎన్క్లేవ్, గొల్లపూడి గ్రామం, & గ్రామ పంచాయతీ, విజయవాడ రూరల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521225.	20,68,914	21-12-2022	బిజినెస్ స్టాండర్డ్, విశాలాంధ్ర	21-01-2023	22,25,000	9346543553

సర్ఫేసీ చట్టం, 2002 కింద చట్టబద్ధ 15 రోజుల విక్రయ నోటీసు

ఈ నోటీసు తేదీ నుంచి 15 రోజుల కంటే ముందుగా తాజాపర్చిన వడ్డీ మరియు యాధృశ్చిక ఖర్చులతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులకు తెలియపర్చడమైనది. విఫలమైన పక్షంలో ఆస్తి వేలం వేయబడును/విక్రయించబడును. ఏవైనా బకాయిలు మిగిలి ఉన్నట్లయితే వడ్డీ మరియు వ్యయంతో వసూలు చేయబడునని తెలపడమైనది.

తేదీ : 24/01/2023,
ప్రదేశము : విజయవాడ

సం/-అధీకృత అధికారి,
హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

homefirst — We'll take you home

హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్,
CIN : U65990MH2010PTC240703, Website : homefirstindia.com, Phone No : 18003008425
Email ID : loanfirst@homefirstindia.com

అనుబంధం-4-ఎ [నిబంధన 8(6) చూడుము]

స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేకించి కాలం-1లో పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు)లకు తెలియజేయునది ఏమనగా.. ఈ కింద వివరించినట్లుగా బకాయి మొత్తాలను + వడ్డీని తిరిగి రాబట్టుకునేందుకు కాలం-2లో వివరించిన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/దాఖ్ల చేసిన స్థిర ఆస్తులను హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనపర్చుకున్నారు. బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు దిగువ సంతకందారు చట్టంలోని సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి స్వాధీనం చేసుకున్న సదరు ఆస్తులను ఈ కింద ప్రస్తావించినట్లుగా 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లు', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై విక్రయించెదరు. రుణగ్రహీత(లు) మరియు సహ-రుణగ్రహీత(లు) హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ కు బకాయిపడిన మొత్తాన్ని రాబట్టేందుకు ఆస్తుల వేలం 'ఆన్‌లైన్'లో నిర్వహించబడును.

వ. నం.	రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) పేరు	ఆస్తి చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ	డిమాండ్ నోటీసు తేదీ నాటికి బకాయి మొత్తం	స్వాధీనత తేదీ	మార్కెట్ ధర (రూ.)	ఇఎండి మొత్తం	ఇ-వేలం తేదీ & సమయం	ఇఎండి & పత్రాలు సమర్పించు చివరితేదీ & సమయం	అధీకృత అధికారి ఫోన్ నం.
1.	రాచర్ల జ్యోతిష్, రాము రాచర్ల, లక్ష్మీ రాచర్ల	ఫ్లాట్ నం.405, పెదెర్ల హోమ్స్, దగ్గరి డోర్ నం.4-90, ఆర్ఎస్ నం: 561, ఎల్‌పి నం:63/82, ప్లాట్ నం:9-25(ఐటెమ్ 1), ప్లాట్ నం.24 (ఐటెమ్ 2), గొల్లపూడి గ్రామ పంచాయతీ, విజయవాడ (రూరల్), ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521225	10-11-2023	రూ. 21,05,526	17-01-2023	రూ. 24,50,000	రూ. 2,45,000	24-02-2023 (ఉ.11 నుంచి మ.2గం.)	22-02-2023 (సా.5 గం.వరకు)	9346543553

నియమ నిబంధనలు :

ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్	ఇ-వేలం వెబ్‌సైట్/ ఇతర నియమాలు & నిబంధనలు వివరాల కొరకు	ఇఎండి/ఇతర మొత్తాలను డిపాజిట్ చేయుటకు ఎ/సి నం :	బ్రాంచ్ ఐఎఫ్ఎస్‌సి కోడ్	లబ్దిదారు పేరు
ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్- ఆక్షన్ టైగర్, సంప్రదించు వ్యక్తి : రామశర్మ-8000023297, హెల్ప్‌లైన్ నం : 079-6813 6803, ఇ-మెయిల్ ఐడీలు : ramprasad@auctiontiger.net and support @auctiontiger.net	http://www.homefirstindia.com https://sarfaesi.auctiontiger.net	912020036268117 హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ - యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్., ఎంఐడిసి, అంధేరి ఈస్ట్.	UTIB0000395	అధీకృత అధికారి, హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-.

వెబ్‌పోర్టల్ https://sarfaesi.auctiontiger.net లో ఏర్పాటు చేసిన ఇ-వేలం ప్లాట్‌ఫాంపై విక్రయాన్ని దిగువసంతకందారు నిర్వహిస్తారు. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం విక్రయం యొక్క సాధారణ నియమనిబంధనలతో కూడిన టెండరు డాక్యుమెంట్ పోర్టల్ సైట్‌లో లభ్యమగును. అధీకృత అధికారి ఉత్తమ పరిజ్ఞానం మేరకు ఆస్తులపై ఎటువంటి రుణభారాలు లేవు. అయితే ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించడానికి ముందుగా వేలానికి పెట్టిన ఆస్తుల టైటిల్, రుణభారాలు ఆస్తిని ప్రభావితం చేసే క్లెయిములు/హక్కులు/అప్పులకు సంబంధించి సొంతం విచారణ జరుపుకోవలెను. ఈ ఇ-వేలం ప్రకటనకు హోమ్‌ఫస్ట్ యొక్క ఏదేని హామీ లేదా జవాబుదారీ లేదా ప్రాతినిధ్యం ఉందని భావించరాదు. హోమ్‌ఫస్ట్‌కు తెలిసి తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్తు రుణభారాలకు ఆస్తి విక్రయించబడుతున్నది. మూడవ పక్షం క్లెయిములు/హక్కులు/అప్పులకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఏ విధంగానూ బాధ్యులుకారు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద పొందుపరచిన నిబంధనలు/షరతులకు లోబడి విక్రయం ఉండును.

సర్ఫేసీ చట్టం, 2002 కింద చట్టబద్ధ 30 రోజుల విక్రయ నోటీసు

ఇ-వేలం తేదీకి ముందుగా తాజాపర్చిన వడ్డీ మరియు యాధృశ్చిక ఖర్చులతోపాటు డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం బకాయిలను చెల్లించవలసిందిగా రుణగ్రహీత/హామీదారులకు తెలియపర్చడమైనది. విఫలమైన పక్షంలో ఆస్తి వేలం వేయబడును/విక్రయించబడును. ఏవైనా బకాయిలు మిగిలి ఉన్నట్లయితే వడ్డీ మరియు వ్యయంతో వసూలు చేయబడునని తెలపడమైనది.

తేదీ : 24/01/2023,
ప్రదేశము : విజయవాడ

సం/-అధీకృత అధికారి,
హోమ్‌ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్

సాంసంగ్ 5జీ పుష్‌లో గెలాక్సీ ఎ14 5జి, ఎ23 5జి ఆసక్తికరమైన అమ్మకాలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సాంసంగ్ యొక్క తాజా 5జి స్మార్ట్‌ఫోన్లు గెలాక్సీ ఎ14 5జి, గెలాక్సీ ఎ23 5జి సాంసంగ్ ప్రత్యేక భాగస్వామ్య దుకాణాలు, సాంసంగ్ డాట్ కామ్, ఇతర ఆన్‌లైన్ ప్లేయర్స్ అంతటా ఆసక్తికరమైన ధరల వద్ద విక్రయించబడ్డాయి. ఆకర్షణీయమైన ధర వద్ద, ప్రతిఒక్కరికి ప్రాప్యత ఉండే అద్భుతమైన సాంకేతికతను తయారు చేస్తూ, ఇటీవలి గ్యాలాక్సి ఇన్నోవేషన్లు, 5జి కనెక్టివిటీ పూర్తి ప్యాకేజీని గెలాక్సీ ఎ14 5జి, గెలాక్సీ ఎ23 5జి అందిస్తున్నాయి. సాంసంగ్ యొక్క 5జి మొదటి వ్యూహంలో భాగంగా, ఎ14 5జి, ఎ23 5జి దేశంలోనే ఎక్కువగా పంపిణీ చేయబడే 5జి స్మార్ట్‌ఫోన్స్ అవుతాయని సాంసంగ్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజు పుల్లన్ పేర్కొన్నారు.

ప్లాటినమ్ డేస్ ఆఫ్ లవ్ ప్లాటినమ్ లవ్ బ్యాండ్‌లతో వాలెంటైన్స్ డే

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ వాలెంటైన్స్ డే, మీరు మీ అరుదైన ప్రేమ తెలపడానికి గుర్తు కోసం వెతుకుతున్నప్పుడు, పిజిఐ యొక్క ప్లాటినం డేస్ ఆఫ్ లవ్ ద్వారా అద్భుతంగా రూపొందించబడిన ప్లాటినం లవ్ బ్యాండ్‌ల శ్రేణి నుండి వాటిని ఎంచుకోండి. షడ్భుజి ఆకారపు మూలాంశాలతో రూపొందించబడిన ఈ లవ్ బ్యాండ్‌లు, అందమైన ఇండెంట్‌లతో రూపొందించబడిన లవ్ బ్యాండ్‌లు, రిపీట్ గ్రూవ్‌లతో కూడిన లవ్ బ్యాండ్‌లు ప్రేమకి సరైన గుర్తుగా నిలుస్తాయి. పిజిఐ-ఇండియా ద్వారా ప్లాటినం డేస్ ఆఫ్ లవ్, భారతదేశంలోని ప్రముఖ జ్యువెలరీ రిటైల్ స్టోర్‌లలో లభ్యమయ్యే అద్భుతంగా రూపొందించిన ప్లాటినం లవ్ బ్యాండ్‌ల శ్రేణిని అందిస్తుంది.

రాష్ట్ర ఆత్యా-పాత్యా సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : రాష్ట్ర ఆత్యా-పాత్యా సంఘం నూతన కార్యవర్గాన్ని స్థానిక ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ స్టేడియంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్. ప్రవీణ్ తెలిపారు. అధ్యక్షునిగా కె. జాబెజ్ (తూర్పు గోదావరి), ఉపాధ్యక్షులుగా కె.నాగ రత్నమయ్య (కర్నూలు), ఆర్. అప్పలస్వామి (కృష్ణా), కె.సునీత (బాపట్ల), ప్రధాన కార్యదర్శిగా ఆర్.శ్రీచ రణ్ (కృష్ణా), కోశాధికారిగా కె.కృష్ణారెడ్డి (ఎన్టీఆర్ జిల్లా), సంయుక్త కార్యదర్శులుగా పి. ప్రశాంత్ కుమార్ (కాకినాడ), ఎస్కే షాహిద (అనంతపురం), ఎం. కుళ్లాయప్ప నాయక్ (సత్యసాయి జిల్లా), ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా ఎ. గోవింద్ (విజయనగరం), జి. కిరణ్ వర్మ (పశ్చిమ గోదావరి), వి. రోహిత్ జోయల్ (పల్నాడు)లు ఎన్నికయ్యారన్నారు. ఎన్నికల పరిశీలకులుగా ఎస్‌ఏ అజీజ్ (డీఎస్ఏ, ఎన్టీఆర్ జిల్లా), శివ సుబ్రహ్మణ్యం (జాతీయ ఆత్యా-పాత్యా సంఘం), బి. శివరామ్ (ఒలింపిక్ సంఘం)లు వ్యవహరించార న్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీచరణ్ మాట్లాడుతూ జాతీయ ఛాంపియన్షిప్లో తలపడే ప్రతి జట్టుకు రంభ స్పోర్ట్స్ క్లబ్ తరపున వారం రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. సంఘం సీఈవోగా ఆర్డీ ప్రసాద్ను నియమిస్తూ సమావేశంలో తీర్మానం చేశామన్నారు.

జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ జట్ల ఎంపిక

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : కృష్ణాజిల్లా సాఫ్ట్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ పురుషుల, మహిళల జట్లను ఎంపిక చేసినట్లు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి డి.దిలీప్ కుమార్ తెలిపారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ పరిశీలకునిగా వై.శివ రామకృష్ణ హాజరయ్యారు. ఎంపికైన జట్లు ఫిబ్రవరి 11, 12 తేదీల్లో కడపలో జరగనున్న రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటాయన్నారు. పురుషుల విభాగంలో జి.అజయ్ కుమార్, ఎస్.విహిత్, వి.నవీన్, కె.హరేంద్ర రెడ్డి, ఎమ్.రేవంత్, వై.ఇషాన్, ఎమ్.సూర్య తేజశ్విన్, వై.ఎస్.వి.కార్తికేయ, మహిళల విభాగంలో ఎన్.అనూష, ఎస్.యశస్వి, పి.లావణ్య, ఎమ్.భావన, సి.హెచ్.గీత ప్రీతి, జి.శ్వేతలు ఎంపికయ్యారు. జట్ల సభ్యులకు అధ్యక్షుడు వి.శ్రీనుబాబు, కోశాధికారి కె.రవి కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

సబ్‌ప్లాన్ చట్ట కాలాన్ని పెంచటం కాదు-వాటి నిధులు మళ్లించ రాదు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : సబ్‌ప్లాన్ చట్టాన్ని మరో 10 సం..లు పెంచుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో కాకుండా శాశ్వతంగా కొనసాగే విధంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టి అమోదించాలని అమరావతి బహుజన జెఎసి అధ్యక్షులు బాల కోటయ్య డిమాండ్ చేశారు. సోమవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సబ్‌ప్లాన్ నిధులు మరొ వాటికి మళ్లించకుండా వారి అభివృద్ధికే ఖర్చు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గం కోటి పది లక్షలకు పైగా ఉన్నారన్నారు. వారి ఆర్థిక,సామాజిక అభివృద్ధి కోసం 2013 జనవరి 24న కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో సబ్‌ప్లాన్ ఏర్పాటు జీవో జారీ చేశారు.అది నేటితో ముగుస్తుందని మళ్ళీ ప్రస్తుత ప్రభుత్వం మరో 10 సంవత్సరాలు పొడిగింపుకు సన్నాహాలు చేసింది అయితే దీనిని శాశ్వతంగా ఉండే విధంగా అసెంబ్లీలో ప్రవేశపెట్టి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. ఎస్సీ,ఎస్టీ కుల సామాజిక వర్గాలకు శాశ్వతంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందటానికి కోరుతున్నాం అన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ కింద కోట్లు ఖర్చు పెట్టినట్లు జగన్ ప్రభుత్వం అబద్దాలను ప్రచారం చేస్తున్నారు ఇరవై వేలకోట్లు దారి మళ్లించి దళితులకు అన్యాయం చేశారు అటవీ ప్రాంతాలలో ఉన్న గిరిజనులు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. దళితుడిని చంపిన అనంత్ బాబుకి సన్మానాలు చేస్తారా అని ప్రశ్నించారు.జగన్‌కు దళితుల పై చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిగా అమలు చేయాలి గతంలో లాగా మాయ మాటలతో మోసం చేస్తే తగిన గుణపాఠం చెబుతాం అని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత గిరిజన జేఏసీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ ఉప్పులేటి దేవి ప్రసాద్,మామిడి సత్యం,కనకం శ్రీనివాసరావు,చిలక బసవయ్య,రావు సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

భేటీ బచావో భేటీ పడావో

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ నందిగామ అధికారిణి బాగ్య రేణుక ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ పురోహితులు.క్రిస్టియన్ మత పెద్దలు. పా స్టార్లు.ముస్లిం మత పెద్దలు. లాయర్స్.స్వర్ణ పద్మ తేజా.డాక్టర్. ఇందిరా.తహసీల్దార్. లక్ష్మి కళ్యాణి. ఎంపిడిఓ. ప్రసాద్.ఆ యూస్ డాక్టర్.వాణి.సూపర్ వైజార్ ఉ షా.ఎంపిటిసి లు. వార్డు మెంబర్లు.మాదవి. ఇశ్రాత్.ఐ కె పి జ్యోతి.ఎం ఎస్ కె లు మండలం లోని అంగన్వాడీ కార్యకర్తలు.సువో శ ల. నాగమణి. శ్రీదేవి వనజ. డి. వాణి. రాజేశ్వరి. రజని.తదితరులు పాల్గొన్నారు.

జనగణన జరిగితేనే బీసీలకు న్యాయం జరుగుతుంది

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : బిసి జనగణన జరిగితేనే సమన్యాయం జరుగుతుందని ఆ దిశగా బిసీ కుల సంఘాలు అన్ని కలసి ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని బిసీ నాయకులు లుక్కా వెంకట శ్రీనివాసరావు సూచించారు. గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి జనగణన కోసం పోరాటాలు ఉధృతం చేయాలన్నారు. జనాభాలో 56 శాతం ఉన్న మనకు 27 శాతం రిజర్వేషన్ ఉందని అదే బిసి జనగణన జరిగితే జనాభా నిష్పత్తి ప్రకారం 56 పెంచి పెరుగుతుందని దాంతో అన్ని రకాలుగా లబ్ది పొందవచ్చు అన్నారు.జనగణన జరిగే విధంగా పార్లమెంట్ బిల్లు పెట్టి అమోదించాలన్నారు.ఎస్సీ,ఎస్టీల మాదిరిగా బిసిలకు కూడా సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసుకుని మరిన్ని నిధులు పొందవచ్చు అన్నారు.చట్ట సభలలో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఏర్పరచుకోడానికి అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ రమణ,బెజవాడ తిరుపతిరావు,కమలకుమార్,పావులూరి హనుమంతరావు,తదితరులు పాల్గొన్నారు.

108 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : 108 ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయటంతో పాటు ఇతర సమస్యలుపై అధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఈ అర్ధరాత్రి నుండి సమ్మెకు వెళ్ళటానికి కుడా వెనుకాడేది లేదని కె.రాఘవ స్పష్టం చేశారు. సోమవారం ధర్నాచౌక్ వద్ద 108 ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి తమను అప్కాస్‌లో చేర్చి ఇతర సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కాని ఇంతవరకు అమలు కాలేదన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3500 మంది పని చేస్తున్నామని అందులో ఈఎమ్‌టి,పైలెట్‌లను వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులుగా గుర్తించాలని ఎంతో కాలంగా కోరుతున్నామన్నారు. ప్రభుత్వ నియామకాలలో సంబంధిత విద్యార్హత ప్రమాణాలు ఉన్న 108 ఉద్యోగులకు సర్వీసును బట్టి వెయిటేజ్ మార్కులు ఇవ్వాలన్నారు.108 సర్వీసులో పనిచేస్తున్న ప్రతి ఎఎమ్‌టిలకు నెలకు రూ.30,000 లు,ఫైలెట్‌లకు రూ.28,000 చెల్లించాలన్నారు.ప్రతి ఉద్యోగికి ప్రతి సం.ర వేతనంపై 20% వేతన పెంపును అమలు చేయాలన్నారు.అరబిందో ఎమర్జెన్సీ మెడికల్ సర్వీసెస్ సంస్థ వచ్చిన తర్వాత అక్రమంగా వివిధ కారణాలతో విధులనుండి తొలగించినవారిని వెంటనే తిరిగి విధులలోకి తీసుకోవాలన్నారు.108 సర్వీసులో 8 గంటల పనివిధానాన్ని అమలుపరిచి ఉద్యోగులపై ఉన్న పని ఒత్తిడిని తగ్గించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 350 వాహనాలు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ,ఇన్సూరెన్స్ లేకుండా కాలపరిమితి ముగిసినా వాటిని రెన్యూవల్ చేయకుండా ఆర్‌టిఒ రూల్స్‌కు వ్యతిరేకంగా తిప్పుతున్నారన్నారు. గత 4 నెలలు నుండి 108 వాహనాల్లో మెడికల్ ఇండెట్ ఇవ్వక చాలి వాహనాలలో అత్యవసర ఇంజక్షన్‌లు,సిరెంజ్‌లు వంటివి లేని పరిస్థితి ఉందన్నారు. ఈ విధంగా 108 వాహనాలు సైతం సమస్యలు ఎదుర్కొంటున్నాయన్నారు. ఇటువంటి అనేక సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజుల నుండి రాష్ట్రవ్యాప్తంగా అందోళనలు చేస్తూన్నా పట్టించుకొవటం లేదని ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్ళతామని దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి ఉంటుందని హెచ్చరించారు.

మున్సిపల్ కార్మికులకు రేడియం జాకెట్లు పంపిణీ

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: పురపాలక సంఘ ప్రజారోగ్య విభాగం నందు పని చేయుచున్న పారిశుద్ధ్య కార్మికులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ రంగా పురం రాఘవేంద్ర చేతుల మీదుగా రేడియం జాకెట్లు అందచేయడం జరిగినది. పురపాలక సంఘ సాధారణ నిధుల నుండి సుమారు రూ.లక్ష వ్యయంతో ఈ రేడియం జాకెట్లు కొనుగోలు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందచేయడం జరిగిందని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.వి.శివ కోటేశ్వర రావు , శానిటరీ ఇన్స్పెక్టర్ కె. దుర్గా ప్రసాద్, వార్డు కౌన్సిలర్లు వట్టేం మనోహర్, పందుల రోశయ్య, వై సి పి పట్టణ నాయకులు పటాన్ ఫిరోజ్ ఖాన్, తస్నీరు నాగేంద్ర, చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న తాతయ్య

రాత్రి 12 గంటల ప్రాంతంలో సరిహద్దులో గస్తీ
రెండు లారీలను పట్టుకొని పోలీసులకు అప్పగింత
అక్రమ ఇసుక రవాణాదారులపై చర్యలు తీసుకోవాలంటూ రోడ్డుపై బైఠాయింపు

విశాలాంధ్ర-వత్సవాయి: వత్సవాయి మండలం తో పాటు నియోజకవర్గంలో ఇసుక లభ్యత అధికంగా ఉన్నప్పటికీ, భవన నిర్మాణ కార్మికులకు సక్రమంగా ఇసుక లభించక, పూట గడవక నానా ఇబ్బందులు పడుతున్నారని, వైసీపీ నాయకులు మాత్రం వేరే రాష్ట్రాలకు ఇసుకను యదేచ్ఛగా అమ్ముకొని లక్షలు కూడబెట్టుకుంటున్నారని జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు శ్రీరామ్. రాజగోపాల్ తాతయ్య ఆరోపించారు.. మండలంలోని వివిధ క్వారీల నుండి తెలంగాణకు భారీగా ఇసుక తరలిపోతుందని సమాచారం రావడంతో ఆంధ్ర, తెలంగాణ అంతరాష్ట్ర సరిహద్దు వత్సవాయి వద్ద సోమవారం తెల్లవారుజామున స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన గస్తీ నిర్వహించారు వత్సవాయి- బోనకల్ రాష్ట్ర సరిహద్దు మీదుగా అక్రమ ఇసుక తో తెలంగాణ వైపు వెళ్తున్న రెండు లారీలను తాతయ్య గుర్తించారు.. వెంటనే వాటిని పట్టుకొని తెలంగాణ వెళ్లడానికి అనుమతులు ఎవరు ఇచ్చారని, ఈ లారీలు ఎవరికి చెందినవని డ్రైవర్ల ను ప్రశ్నించారు. వారి సమాధానం చెప్పకపోవడంతో పోలీసువారికి సమాచారం అందించి లారీలను వారికి అప్పగించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై బైఠాయించిన తాతయ్య, నియోజకవర్గ కేంద్రమైన జగ్గయ్యపేటకు ప్రతిరోజు వందల్లో రోజువారి భవన నిర్మాణ కార్మికులు వచ్చి ఇసుక లేక నిరాశగా తిరిగి వెళుతున్నారని, కానీ అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు తెలంగాణకు లారీల్లో ఇసుకను తరలించి పేదల నోటికాడ కూడు తీయడానికి పరోక్షంగా కారణం అవుతున్నారు అన్నారు.. తెలుగుదేశం ప్రభుత్వంలో ఇసుక ఉచితంగా ఇచ్చేవారమని, కానీ ఇప్పుడు వైసిపి ప్రభుత్వం ట్రాక్టర్ ఇసుక 6000 కు అమ్ముకుంటూ పేదల నెత్తిన పెనుబారం మోపుతుందని, అది చాలునట్టు పక్క రాష్ట్రాలకు ఇసుకను తరలించి వారి జేబులు నింపుకుంటున్నారు అన్నారు.. తాము అడ్డుకోబట్టి అక్రమ ఇసుక రవాణా వెలుగులోనికి వచ్చిందని, ఇప్పటికైనా పోలీసువారు స్పందించి అక్రమ ఇసుక రవాణా ను అరికట్టి, పేదలకు అండగా నిలవలన్నారు. అక్రమ ఇసుక కు పాల్పడేవారు ఎంతటి వారైనా ఇప్పటితో మానుకోవాలని, లేనిపక్షంలో టిడిపి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తాతయ్య తెలియజేశారు.

జాతీయ బాలిక దినోత్సవ అవగాహన సదస్సు

విశాలాంధ్ర జగ్గయ్యపేట రూరల్ : జాతీయ బాలికా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా చిల్లకల్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ గ్లోరి మాట్లాడుతూ సమాజంలో బాలికలపై జరిగే అకృత్యాలు, బాల్యవివాహాల నిలుపుదల, బాలికావిద్య, వారి హక్కులను గూర్చి వివరించారు. హెల్ప్ లైన్ నెంబర్లు మరియు దిశ యాప్ పై అవగాహన కల్పించారు. సమాజంలో ఆడపిల్లలకు బంగారు భవిష్యత్తును అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గ్లోరీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రజనిజ్వాల, దుర్గాదేవి, జోజికటాక్షం, కుమారి, లక్ష్మీకాంతమ్మ, సుజాత, మహిళా సంరక్షణ కార్యదర్శులు పూర్ణిమ, పవిత్ర మరియు అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరు గ్రామంలో "జలకళ"

విశాలాంధ్ర-వీరులపాడు: వైయస్సార్ జలకళ కార్యక్రమంలో భాగంగా రైతుల పొలాలలో బోర్ డ్రిల్లింగ్ పనులను అల్లూరు గ్రామంలో సోమవారం ప్రారంభించినట్లు ఏపీవో జనార్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, జడ్పిటిసి కీర్తి సౌజన్య, వైస్ ఎంపీపీ వేమూరి ఆదాం, మాజీ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి మరియు రైతులు పాల్గొన్నారు.

ఘనంగా 'పరాక్రమ్ దివస్'

విశాలాంధ్ర-వీరులపాడు: నేతాజీ యూవజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ 126వ జన్మదిన వేడుకలు (పరాక్రమ్ దివస్) జయంతి గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పశ్చిమ కృష్ణా నేతాజీ యూవజన సంఘాల కో-ఆర్డినేటర్ చీదిరాల భారతరెడ్డి నేతాజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు అన్నారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు, ప్రతి ఒక్క యువత సుభాష్ చంద్రబోస్ ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో నేతాజీ యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వాముల అల్పాహారంకు రూ.25 వేలు విరాళం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ గోపయ్య స్వామివారి పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసి, స్వాములకు అల్పాహారం కొరకు నూతలపాటి చెన్నకేశవకు రూ.25 వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ, చిట్టూరి నరసింహారావు, రావూరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. దీనిలో భాగంగా స్థానిక అభయాంజనేయస్వామి దేవాలయంలో తొలుత ప్రత్యేకపూజలు చేసి, 101 కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం కేక్ కత్తిరించి అభిమానులకు పంచారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు, స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తెలుగుయువత అధ్యక్షుడు తుమ్మలపల్లి అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల, పట్టణపార్టీ అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు, మర్రిబోయిన వెంకటేశ్వరరావు(చిన్నోడు), నాయకులు నెక్కళపు వెంకటేశ్వరరావు, నెక్కళపు శ్రీనివాసరావు, సాంబారు నాగలక్ష్మి, బహదూర్, దాయక నారాయణ, ఎ.వీరయ్యచౌదరి, స్టాలిన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థి రూబేష్ బాబు

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలం కీసర బిజెటీ జూనియర్ కళాశాల విద్యార్థి రాష్ట్రస్థాయిలో జరిగిన షార్ట్ పుట్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బ్రదర్ సుధీర్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు. బిజెటీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న రూబేష్ బాబు శ్రీకాకుళంలోని ఆర్ట్స్ కళాశాలలో జరిగిన స్టేట్ లెవెల్ అండర్ 17 లో జరిగిన షార్ట్ పుట్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించాడు. ఇంటర్ బోర్డు రీజినల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్ రవికుమార్, ప్రిన్సిపల్ బ్రదర్ సుధీర్, దుగ్గిరాల ప్రకాష్ గోల్డ్ మెడల్ సాధించిన రూబేష్ బాబును సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.

ప్రాణం విలువ తెలుసుకొని జాగ్రత్తలు వహించాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు అనుసరిస్తే క్షేమంగా గమ్యస్థానానికి చేరడంతో పాటు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ఏసిపి జి. నాగేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ ఆవరణలో సీఐ నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా రవాణా శాఖ అధికారులతో కలిసి పాఠశాలలు, కళాశాలల బస్సు డ్రైవర్లకు అవగాహన కల్పించారు. మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఏసిపి అభిప్రాయపడ్డారు. మద్యం తాగి వాహనం నడపడం వల్ల ఎదురుగా వచ్చే వాటిని గమనించక అదుపుతప్పి గాయాలపాలై ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికీ కొందరు రద్దీ ఉన్న ప్రాంతాల్లో సైతం సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపుతున్నారని, బండి నడిపేటప్పుడు దృష్టి అంత రహదారిపై, డ్రైవింగ్ పై కేంద్రీకరించాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులను క్షేమంగా ఇంటికి చేర్చాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని, డ్రైవింగ్ చేసేటప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యం ఉండకూడదని సూచించారు. వాహనదారులు ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సవివరంగా తెలిపారు. ఎస్సై సుబ్రహ్మణ్యం, పోలీసు సిబ్బంది, రవాణా శాఖ సిబ్బంది, పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

పేదలకు ఆరోగ్యభద్రత అభినందనీయం

ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు ఆరోగ్య భరోసాను కల్పిస్తూ కొనుగోలు ధరలకే మందుల విక్రయాలు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. విద్యాధరపురంలోని సితార ఎదురుగా నూతనంగా నిర్మించిన బెనిఫిట్ మెడికల్ బజార్ మందుల దుకాణాన్ని ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు సోమవారం ఉదయం ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంతో పోటీ పడుతూ పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఫార్మసీ రంగంలో రెండున్నర దశాబ్దాల అనుభవం ఉన్న తాతా వెంకట సుబ్రహ్మణ్యం బెనిఫిట్ మెడికల్ బజార్‌ను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. మందుల విక్రయాలపై 20 నుంచి 80శాతం వరకు రాయితీ ఇవ్వడంతో పాటు కేవలం రూ.10కే అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో వైద్య సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. బెనిఫిట్ మెడికల్ బజార్ అధినేత తాతా వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై పడుతున్న వైద్య చికిత్స ఔషధాల ఖర్చులను గణనీయంగా తగ్గించేందుకు ఫార్మా రంగంలో తమకున్న 25సంవత్సరాల అనుభవాన్ని మేళవించి వ్యాపారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్, మొబైల్ యాప్స్ ద్వారా మందులను రాయితీ ధరలకే ఇవ్వడంతో పాటు డోర్ డెలివరీ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చామని పేర్కొన్నారు. నగరవాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సినీనటి నవీనా జాక్సన్ మాట్లాడుతూ.. సామాజిక బాధ్యతగా సేవా దృక్పథంతో పేద ప్రజల అవసరార్థం 80శాతం రాయితీతో బెనిఫిట్ మెడికల్ బజార్‌ను అందుబాటులోకి తీసుకురావడాన్ని ప్రశంసించారు. రాబోయే రోజుల్లో బెనిఫిట్ మెడికల్ బజార్ అభివృద్ధికి తాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం కల్పిస్తానని తెలిపారు. ప్రారంభోత్సవంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, పలువురు నగర ప్రముఖులు విచ్చేసి నిర్వాహకులను అభినందించారు.

రాష్ట్రంలో బ్రిటిష్ సామ్రాజ్య పాలన చేస్తున్నారు

విశాలాంధ్ర-గంపలగూడెం : రాష్ట్రంలో స్వాతంత్రం కంటే ముందు బ్రిటిష్ సామ్రాజ పాలన ముఖ్యమంత్రి బెదిరిస్తూ పాలిస్తున్నారన తెలుగుదేశం పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ సేవల .దేవదత్ అన్నారు .ఆయన సోమవారం నాడు తోట మూల ల్లోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి యువ గళం పోస్టర్ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎదురు ప్రదేశించిన వారినందరిని పోలీసులతో అనగతొక్కిస్తున్నారని ఆయన విమర్శించారు .ముఖ్యమంత్రి కోర్టులను కూడా తీసివేసే పరిస్థితి రాబోతుందేమోనన్నట్లుందని ఆయన అన్నారు. జీవో నెంబర్ వన్ తీసుకొచ్చి ప్రతిపక్షాలను కట్టడి చేయాలని ఆయన ప్రయత్నిస్తున్నారని, అది ఎంతో కాలం సాగదని ఆయన దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు చెరుకూరి .రాజేశ్వరరావు. వై. పుల్లయ్య చౌదరి, డి.వి .కృష్ణారావు, రేగళ్ల. వీరారెడ్డి, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం

విశాలాంధ్ర-గంపలగూడెం : వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నెమలి గ్రామంలో శ్రీ వాసవి మాత అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ గావించి మేళతాళాలతో ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం మండలంలోని కొనిజర్ల, ఊటుకూరు, పెనుగొలను గ్రామాలలో ఆర్యవైశ్యులు వాసవి మాత గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాళ్ళ. చినసత్యం బాబు, మాజీ అధ్యక్షులు కోట. నాగేశ్వరావు, (బాబు) ఎం. సీతారామాంజనేయులు, అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వెలివోలులో టీడీపీ సాయం-బుద్ధప్రసాద్ పరామర్శలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం వెలివోలులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన బొల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు గ్రామ టీడీపీ తమవంతుగా సాయమందించింది. సోమవారం బాధిత కుటుంబ సభ్యులను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పరామర్శించారు. గ్రామ టీడీపీ ఆధ్వర్యంలో రూ.15వేల 600ల నగదును అందచేశారు. వ్యక్తిగతంగా మండలి బుద్ధప్రసాద్ మరో రూ.5 వేలను సాయంగా అందించారు. టీడీపీ కార్యకర్త మందపాకల కృష్ణారావుకు కాలిపాదం తొలగించటంతో కృష్ణారావును పరామర్శించి గ్రామపార్టీ సహాయం రూ.16వేల 100 నగదును బుద్ధప్రసాద్ అందచేశారు చల్లపల్లి మండల టీడీపీ నేతలు, వెలివోలు గ్రామ పార్టీనేతలు పాల్గొన్నారు.

చల్లపల్లి, లక్ష్మీపురంలో పరామర్శలు

చల్లపల్లిలో ఇటీవల జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గుడి రాజేష్, కొప్పోళ్ల సత్యనారాయణ(పండు) కుటుంబ సభ్యులను, తీవ్రంగా గాయపడిన మధిర నవీన్ కుమార్ను బుద్ధప్రసాద్ పరామర్శించారు. లక్ష్మీపురంలో గుండెపోటుతో మృతిచెందిన టీడీపీ వీరాభిమాని యడ్లపాటి వంశీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో మండల టీడీపీ అధ్యక్షకార్యదర్శులు మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, షేక్ నబీఘోరి, నేతలు నిడమానూరి దిలీప్ కుమార్, జల్లూరి ప్రసాద్, మోర్ల ప్రసాద్, రావి రాజేశ్వరరావు, పరుచూరి కమలాకరరావు, మోర్ల శివ, కనకమేడల వాసు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి ఘన నివాళులు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో నేతాజీ సుభాస్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని పలుచోట్ల నివాళులర్పించారు. బీజేపీ నాయకులు స్థానిక రాజీవ్‌నగర్ కాలనీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించగా, ఎస్సీ మోర్చా నాయకులు పులపాక బాబు, లాము కొండలరావు, పిల్లి యలమందారావు, కొత్తూరి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. కొండపర్వ ఎంపీయూపీ పాఠశాలలో హెచ్‌ఎం ఇ.జయరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పలువురు విద్యార్థులు నేతాజీకి నివాళులర్పించారు.

టార్గెట్ గోవానే అందరి లక్ష్యం

శాప్ ఎండీ ఎన్. ప్రభాకర రెడ్డి

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ ఏడాది అక్టోబర్ లో గోవాలో జరగనున్న 37వ జాతీయ క్రీడల్లో ఏపీ తరపున అత్యధిక పతకాలు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై శాప్ వీసీ అండ్ ఎండీ డాక్టర్ ఎన్. ప్రభాకర రెడ్డి సోమవారం ఏపీ ఒలింపిక్ సంఘం ప్రతినిధులు, వివిధ క్రీడా సంఘాలప్రతినిధులతో సమావేశం అయ్యారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తుందని యండి తెలిపారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని టేబుల్ టెన్నిస్ హాల్ లో జరిగిన ఈ సమావేశంలో టార్గెట్ గోవాపై క్రీడా సంఘాలు పలు సూచనలు చేశాయి. క్రీడాకారులకు మెరుగైన శిక్షణ అందించేందుకు ప్రభుత్వం తరపున కోచ్ లను అందించాలని, క్రీడా పరికరాలు సమకూర్చాలని, క్రీడా మౌలిక వసతులు కల్పించాలని (ఒలింపిక్ అసోసియేషన్, స్విమ్మింగ్, అర్చరీ, అథ్లెటిక్స్, రోలర్ స్కేటింగ్, సాఫ్ట్ టెన్నిస్, జిమ్నాస్టిక్స్, ఖో-ఖో, సాఫ్ట్బాల్, బాస్కెట్ బాల్, వెయిట్ లిఫ్టింగ్, వాలీ బాల్, ఫెన్సింగ్, బాక్సింగ్, కానాయింగ్ %ఽ% కయాకింగ్, సైక్లింగ్, హాకీ, నెట్బాల్, స్కల్లింగ్ %ఽ% రోయింగ్, టేబుల్ టెన్నిస్, రైఫిల్ షూటింగ్, జూడో, రెస్లింగ్, వూషూ, మోడరన్ పెంటాథ్లాన్) తదితర క్రీడా సంఘాల ప్రతినిధులు కోరారు. ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ సంఘం ట్రెజరర్ మాట్లాడుతూ కొన్ని క్రీడా సంఘాల నాయకులు శాప్ యండిని కలిసి తప్పుడు సమాచారం ఇస్తున్నారని అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ అర్చరీ సంఘం ప్రధాన కార్యదర్శి చెరుకూరి సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయ క్రీడలలో అర్చరీ తరపున పతకాలు తీసుకువచ్చేందుకు అర్చరీ క్రీడాకారులకు అవసరమైన పరికరాలు అందించాలని కోరారు. జిల్లా సంఘం, రాష్ట్ర ప్రతినిధులను కలపి ఒకేసారి మాట్లాడితే అసలు సమస్య తేలుతుందని చెప్పారు. క్రీడా సంఘాలను పిలిపించి రాష్ట్రానికి మరిన్ని పతకాలు తీసుకు వచ్చేందుకు శాప్ ఎండీ ముందుకు వచ్చి సలహాలు, సూచనలు కోరడం క్రీడా సంఘాలకు, శాప్ కి మధ్య మంచి వాతావరణానికి నాంది అని క్రీడా సంఘాలు కొనియాడాయి. ఈ సందర్భంగా శాప్ ఎండీ ఎన్. ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ జూనియర్ నేషనల్, సీనియర్ నేషనల్ లెవల్లో మన క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపేలా అన్నీ సంఘాలు కృషి చేయాలని కోరారు. అందుకు అవసరమైన సహాయ సహకారాన్ని శాప్ అందిస్తుందని పేర్కొన్నారు. జూనియర్ నేషనల్, సీనియర్ నేషనల్ లెవల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు ఎక్కువ మంది ఉంటే అలాంటి వారికి మరింత మెరుగైన శిక్షణ అందిస్తే జాతీయ క్రీడల్లో అన్నీ క్రీడల్లో పతకాలు వస్తాయని తెలిపారు. గోవా లో జరగబోయే జాతీయ క్రీడలే లక్ష్యంగా క్రీడా సంఘాలు పని చేయాలని.. ఇప్పటి నుంచే టార్గెట్ గోవా కి సిద్ధమవ్వాలని శాప్ ఎండీ పిలుపు నిచ్చారు. ఇప్పటికే ఖేలో ఇండియా 5వ ఎడిషన్ కి సంబంధించి ఎపి నుంచి పాల్గొనే క్రీడాకారులకు ప్రత్యేక శిక్షణ శిభిరాలు ఏర్పాటుచేసామని యండి తెలిపారు. ముందస్తు ప్రణాళికా బద్ధంగా ఖేలో ఇండియా క్యాంపులు జరుగుతున్నాయన్నారు. కొన్ని సంఘాలు తమ గుర్తింపును పునరుద్ధరణ చేసుకునేందుకు అవసరమైన పత్రాలను వారం రోజుల్లో అందించి ఆయా సంఘాలు గుర్తింపు పొందాలని కోరారు. ఇక నుంచి అన్నీ క్రీడా సంఘాలతో తరచూ సమావేశం పెడతామని ఎండీ తెలిపారు. మంచి వాతావరణంలో సమావేశం జరిగేందుకు సహకరించిన క్రీడా సంఘాల ప్రతినిధులకు ఎండీ అభినందనలు తెలిపారు. ఏ సంఘంలోనూ గుర్తింపు లేని కొంతమంది క్రీడా సంఘాల ముసుగులో శాప్ పై బురద చల్లితే సహించేది లేదని ఎండీ పేర్కొన్నారు. తప్పుడు ప్రచారంతో శాప్ ప్రతిష్టను దెబ్బ తియ్యాలనుకునే వారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. క్రీడా సంఘాలకు, క్రీడా కారులకు మంచి చేయాలనే లక్ష్యంతోనే శాప్ పని చేస్తుందని పేర్కొన్నారు.